www.prajasakti.com
ప్రజాశక్తి
ఆదివారం 16 ఏప్రిల్ 2023
5
పశ్చిమ గోదావరి



ఎపి సీడ్స్ కార్మికుల తొలగింపు అన్యాయం

ప్రజాశక్తి - తణుకు రూరల్

ఎపి సీడ్స్‌లో కార్మికుల హక్కులు అమలు చేయకుండా చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ డిమాండ్ చేశారు. శనివారం ఎపి సీడ్స్ వద్ద టెండర్ విధానం రద్దు చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రతాప్, యూనియన్ అధ్యక్షులు టి.రామకృష్ణ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ఉన్న రిజిస్టర్డ్ యూనియన్‌ను పట్టించుకోకుండా ఏకపక్షంగా అధికారులు టెండర్‌పేరుతో తొలగించడం అన్యాయమన్నారు. కార్మికులకు ఎన్ని చట్టాలున్నా వైసిపి ప్రభుత్వంలో ఉపయోగం లేదని విమర్శించారు. తమ పని వేరే కార్మికులతో చేయిస్తూ, పొట్టకొడుతున్న ప్రభుత్వ వైఖరిని ప్రతిఒక్కరూ ఖండించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.త్రిమూర్తులు, రమణ, బి.శ్రీహరి, సాంబశివరావు, సూరిబాబు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలులో కుప్పిగంతులు..!

ఖరీఫ్ ఇబ్బందులను పట్టించుకోని అధికారులు
ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామంటూ బీరాలు
పండిన పంటలో 60శాతం మాత్రమే ధాన్యం కొనేందుకు ప్రణాళికలు
ఎకరాకు వంద సంచులు అవసరంకాగా..
75 మాత్రమే ఇవ్వాలని నిబంధన
16 నుంచి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు
ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలకు చేరని సంచులు



ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ధాన్యం కొనుగోలులో ప్రభుత్వ తీరు ఏమాత్రమూ మారలేదు. ఖరీఫ్‌లో ఏర్పడిన ఇబ్బందులను కనీసం పరిగణనలోకి తీసుకోకుండా 'తాము పట్టిన కుందేలుకు మూడేకాళ్లు' అన్న చందంగా వ్యవహరిస్తోంది. ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామంటూ ఒకపక్క బీరాలు పలుకుతూ మరోపక్క పండిన పంటలో 60 శాతం మాత్రమే కొనుగోలు చేసేలా నిబంధనలు అమలు చేస్తోంది. సంచులపై నిబంధనలు, ధాన్యం కొనుగోలు టార్గెట్‌లపై ప్రభుత్వ తీరు ఏమాత్రమూ మారలేదు. ఈ నెల 16 నుంచి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రకటించినా ఇప్పటికీ ఏ ఒక్క కొనుగోలు కేంద్రానికి సంచులు చేరలేదు. దీంతో ధాన్యం కొనుగోలులో మళ్లీ ఇబ్బందులు తప్పవా అన్న ఆందోళన రైతులను వెంటాడుతోంది.

రెండు జిల్లాల్లో రబీలో దాదాపు మూడు లక్షల ఎకరాల్లో రైతులు వరి పంటను సాగుచేశారు. ఏలూరు జిల్లాలో 3.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, పశ్చిమలో 9.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేశారు. కానీ ప్రభుత్వం మాత్రం పండిన పంటలో 60 శాతం ధాన్యం మాత్రమే కొనుగోలు చేసేవిధంగా నిబంధనలు విధించింది. దీంతో పౌరసరఫరాలశాఖ అధికారులు ఏలూరులో రెండు లక్షల మెట్రిక్ టన్నులు, పశ్చిమలో 6.47 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేసేందుకు ప్రణాళికలు రచించారు. ఒకపక్క పండిన ప్రతి గింజా కొనుగోలు చేస్తామంటూ ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తూ మరోపక్క 60 శాతం పంటను మాత్రమే కొనుగోలు చేసేందుకు నిబంధనలు విధిస్తూ కుప్పిగంతుల వేస్తున్న తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మండలాల్లో ధాన్యం కొనుగోలు టార్గెట్ పూర్తయిన తర్వాత మిగిలిన ధాన్యం కొనుగోలుకు మళ్లీ అనుమతులు ఇచ్చేందుకు రోజులు గడిచిపోతున్నాయి. ఖరీఫ్‌లో ఇదే పరిస్థితి నెలకొంది. ధాన్యం కొనుగోలు సీజన్‌లో ఒక్కరోజు ఆలస్యమైనా రైతులు తీవ్ర ఇబ్బందులు పడే అవకాశం ఉంటుంది. టార్గెట్‌లు ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు చేయడం ఏమిటో రైతులకు అర్థంకావడం లేదు. ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుతో రైతులు ఖరీఫ్‌లో నానా ఇబ్బందులు పడ్డారు. తర్వాత అనుమతులు వచ్చి మిగిలిన ధాన్యం కొనుగోలు చేసేసరికి పుణ్యకాలం కాస్తా గడిచిపోయింది. రబీలోనూ అదే పరిస్థితి రానున్నట్లు సంకేతాలు కనిపిస్తున్నాయి.

ఎకరాకు 75 సంచులు ఏ విధంగా సరిపోతాయో..!

ప్రభుత్వం 40 కిలోల ధాన్యం పట్టేవి ఎకరాకు 75 సంచులు ఇచ్చే విధంగా నిబంధనలు విధించింది. ఈ నిబంధనతో ఖరీఫ్‌లో రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో సంచులకోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఏర్పడింది. రబీలో ఎకరాకు 50 నుంచి 60 బస్తాల దిగుబడి వస్తోంది. ఎకరాకు 40 కిలోల సంచులు వంద ఇస్తే తప్ప రైతులకు సరిపోవు. ప్రభుత్వం మాత్రం 75 సంచుల నిబంధనతోనే ముందుకు సాగుతోంది. ఎకరాకు వందసంచులు అవసరం పడుతుందంటూ వ్యవసాయశాఖ అధికారులు ప్రభుత్వానికి నివేదించారు. ఇప్పటికీ సంచుల నిబంధన తొలగించడం లేదు. ఖరీఫ్‌లో ఏలూరు జిల్లాలో లారీల సమస్య తీవ్రంగా వేధించింది. రబీలోనూ సమస్య మళ్లీ వెంటాడే పరిస్థితి ఉందన్న ఆందోళన రైతులను వెంటాడుతోంది. ఈనెల 16వ తేదీ నుంచి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు ఏలూరు జిల్లా అధికారులు ప్రకటించారు. ఒక్కరోజు వ్యవధి మాత్రమే ఉన్నప్పటికీ సంచులు మాత్రం కొనుగోలు కేంద్రాలకు చేరలేదు. పశ్చిమలోనూ ఇదే పరిస్థితి ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ముున్ముందు పరిస్థితి ఏమిటన్న ఆందోళన రైతులను వెంటాడుతోంది.

నిబంధనలు తొలగించాలి
కె.శ్రీనివాస్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి

రైతు పండించిన పంటలో 60 శాతం ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేస్తామంటూ ప్రభుత్వం విధించిన నిబంధన తక్షణం తొలగించాలి. టార్గెట్‌తో సంబంధం లేకుండా నూరుశాతం ధాన్యం కొనుగోలు చేసేవిధంగా ప్రభుత్వం ఆదేశాలివ్వాలి. ఎకరాకు వంద గోనె సంచులు ఇవ్వాల్సిందే. ఇప్పటికే రైతులు మాసూలు చేయడం ప్రారంభించారు. గోనె సంచులు అందుబాటులోకి తెచ్చి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి.

రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేయాలి : జెసి

ప్రజాశక్తి - తణుకు రూరల్


రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలని సంబంధిత అధికారులను, సిబ్బందిని జెసి ఎస్.రామ్‌సుందర్‌రెడ్డి ఆదేశించారు. శనివారం తణుకు మండలం తేతలి గ్రామంలో రైతు భరోసా కేంద్రాన్ని జెసి అకస్మిక తనిఖీ చేశారు. రిజిస్టర్లను పరిశీలించి, సిబ్బందిని ఆరాతీశారు. రోజుకు ఎంత మంది రైతులు వస్తున్నారు, వారికి సలహాలు, సూచనలు ఏ విధంగా ఇస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న స్టాకు రిజిస్టర్లు పరిశీలించి, రిజిస్టర్ల ప్రకారం స్టాకు ఉందో, లేదో అయన పరిశీలించారు. ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని, తేమ శాతం చూసే మిషన్, కాటా మిషన్ తదితర వాటిని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల వద్ద నుండి ధాన్యాన్ని మధ్యవర్తులు, దళారుల ప్రమేయం లేకుండా నాణ్యత ప్రమాణాలకు లోబడి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరతో రైతుభరోసా కేంద్రాల ద్వారా కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేసుకోవాలన్నారు. రైతులకు అవగాహన కల్పించి రైతులు పండించిన పంటను రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు చేసే విధంగా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మంచిఫలితాలు సాధించాలని రామ్‌సుందర్‌రెడ్డి ఆదేశించారు. జెసి సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరావు, తహశీల్దారు పిఎన్‌డి.ప్రసాద్, వ్యవసాయ శాఖ ఎఒ కుసుమ, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

అమలుకు నోచని 4 సిపిఎస్ చట్టాలు

ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు

ప్రజాశక్తి - భీమవరం

సిపిఎస్ ఉద్యోగుల కోసం కేంద్రం చేసిన నాలుగు చట్టాలు నాలుగేళ్ల నుంచి రాష్ట్రంలో అమలుకు నోచుకోలేదని ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు విమర్శించారు. రెండో దాస ఉద్యమ కార్యాచరణలో భాగంగా చనిపోయిన, ఉద్యోగ విరమణ చేసిన సిపిఎస్ ఉద్యోగుల పరామర్శ యాత్ర కార్యక్రమంలో భాగంగా భీమవరం కలెక్టరేట్‌కు విచ్చేసిన వెంకటేశ్వర్లుకు పుష్పగుచ్ఛం అందజేసి ఉద్యోగులు ఘనస్వాగతం పలికారు. అనంతరం బొప్పరాజు వెంకటేశ్వర్లు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని 2 లక్షల మంది సిపిఎస్ ఉద్యోగులపై ప్రభుత్వానికి ప్రేమ ఉంటే ఎందుకు చట్టాలు అమలు చేయలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన చట్టం 178 ప్రకారం పాన్ అకౌంట్లో ఉద్యోగులు చనిపోయిన వారి అకౌంట్లో డబ్బులు వేయమన్న రెండేళ్ల నుంచి రాష్ట్ర ప్రభుత్వం జమ చేయలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ వాటతోపాటు రాష్ట్ర ప్రభుత్వం 14 శాతం వాటాను జమ చేయాలని కానీ నాలుగేళ్లలో ఏమీ జమ చేయలేదని తెలిపారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిపిఎస్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సమస్యలు పరిష్కారానికి అందరూ సమైక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎపి జెఎసి అమరావతి రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆర్‌వి.రాజేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కృష్ణమోహన్, జిల్లా ప్రెసిడెంట్ శివ శంకర్, కార్యదర్శి ఫణి, ఎపి ఆర్ఎస్ఎ అసోసియేట్ ప్రెసిడెంట్ ఐతం సత్యనారాయణ, ఆర్‌టిసి నాయకులు పాల్గొన్నారు.



బొప్పరాజు వెంకటేశ్వర్లుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కలెక్టరేట్ ఉద్యోగులు

ఒక్క క్షణం ఆలోచించండి

కార్పొరేట్ కళాశాలలపై ఎస్ఎఫ్ఐ
వినూత్న కార్యక్రమానికి శ్రీకారం

ప్రజాశక్తి - భీమవరం

తల్లిదండ్రులూ మీ పిల్లలను కార్పొరేట్ పాఠశాలల్లో చేర్పిస్తున్నారా ఒక్క క్షణం ఆలోచించండి అంటూ ఎస్ఎఫ్ఐ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా పదో తరగతి పరీక్షలు ముగిసిన నేపథ్యంలో ఆయా పాఠశాలల వద్ద ఎస్ఎఫ్ఐ ముద్రించిన కరపత్రాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు ముగియడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కార్పొరేట్ కళాశాల అడ్మిషన్స్ కోసం పరుగులు పెడుతూ ఉంటారని పేర్కొన్నారు. కార్పొరేట్ కాళాశాలలో గత సంవత్సరం మొత్తంలో సుమారు 50 నుంచి 70 మంది విద్యార్థులు ఆ కళాశాలల్లో పెట్టే టెన్షన్ తట్టుకోలేక చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధికారులు గానీ, ప్రభుత్వం గానీ స్పందించలేదని విమర్శించారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కార్పొరేట్ కళాశాలలో జరుగుతున్న దోపిడీలు, వాటిలో అడ్మిషన్లు జరిగితే పిల్లల భవిష్యత్తు ఎలా శూన్యం అయిపోతుందో వివరిస్తూ కరపత్రాలను ముద్రించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి టి.ప్రసాద్, ఎస్ఎఫ్ఐ నాయకులు యు.వినోద్, పి.సుజిత, పి.మోహిని, బి.గణేష్, బి.దేవేంద్ర, స్వాతి, మౌలిక, నాగేంద్ర అర్జున్ పలువురు విద్యార్థులు పాల్గొన్నారు



మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు

ప్రభుత్వమే '108' వ్యవస్థను కొనసాగించాలి

108 కాంట్రాక్టు ఉద్యోగుల రాష్ట్ర మహాసభలో ఎంఎల్‌సి సాబ్జీ

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

17 సంవత్సరాలుగా కనీస వేతనాలు అమలు చేయకుండా, కనీసం ఉద్యోగ భద్రత కల్పించకుండా రాష్ట్ర ప్రభుత్వం 108 ఉద్యోగులతో వెట్టిచాకిరీ చేయించుకోవడం దుర్మార్గపు చర్య ఎంఎల్‌సి షేక్ సాబ్జీ విమర్శించారు. తాడేపల్లిగూడెంలోని గుణ్ణం ఫంక్షన్ హాలులో శనివారం 108 కాంట్రాక్టు ఉద్యోగుల రాష్ట్ర మహాసభ నిర్వహించారు. ఈ మహాభకు ముఖ్యఅతిథులుగా షేక్ సాబ్జీ, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఎవి.నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డిఎన్‌విడి.ప్రసాద్, ప్రభుత్వ కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రాష్ట్ర జెఎసి కార్యదర్శి నూర్‌మహ్మద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సాబ్జీ మాట్లాడుతూ ప్రజలకు విలువైన సేవలందిస్తున్న ఇఎంఆర్, జివికె, బివిజి, అరబిందో సంస్థల కాంట్రాక్టులను రద్దు చేసి ప్రభుత్వమే 108 వ్యవస్థను కొనసాగించాలని డిమాండ్ చేశారు. సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3,500 మంది 108 కాంట్రాక్ట్ ఉద్యోగులు నిరంతరం ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. ప్రతీరోజు పగలు, రాత్రి, ఎండ, వాన, పండగ అనేవి లేకుండా అత్యవసర సమయంలో ప్రజానీకానికి 108 ఉద్యోగులు చాలీచాలని వేతనాలతో అనేక సేవలందిస్తున్నారని తెలిపారు. 17 ఏళ్లుగా వీరు తమ సేవలందిస్తున్నారన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఏ ఉద్యోగికైనా పనిగంటలు ఎనిమిది గంటలేనని, కానీ 108 ఉద్యోగులు మాత్రం రోజుకి 12 గంటలు పనిచేస్తున్నారన్నారు.

కాంట్రాక్ట్ కొలువులే అయినా నెలకు పొందే వేతనాలు రూ.15వేలు మాత్రమేనని, కొంతమందికి మాత్రం రూ.28 వేలు చెల్లిస్తున్నారని తెలిపారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను మోసం చేస్తుందని ప్రశ్నించారు. ఈ మహాసభలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసింహారావు కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. రాష్ట్రవ్యాప్తంగా హాజరైన ప్రతినిధులు ఈ నివేదికపై చర్చించి ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బిజెపి స్వార్థ రాజకీయాలను తిప్పికొట్టాలి

సిపిఎం, సిపిఐ రాజకీయ ప్రచారభేరిలో నేతలు



ఉండిలో..

ప్రజాశక్తి - ఉండి

ప్రజా సంక్షేమాన్ని విస్మరించి బడాబాబులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మోడీ ప్రభుత్వాన్ని తరిమికొడదామని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెఎన్‌వి.గోపాలన్, సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం పాందువ్వ, మహదేవపట్నం గ్రామాల్లో నిర్వహించిన సిపిఎం, సిపిఐ ప్రచారభేరిలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే ప్రజలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని కల్లబొల్లి కబుర్లు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేసి కేవలం కార్పొరేట్లకు అనుకూలంగా మారిన బిజెపి ప్రభుత్వాన్ని తరిమికొడదామని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం గ్రామాల్లో కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ధనికొండ శ్రీనివాస్, సిపిఐ ఏరియా కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు, నాయకులు గంజి రాజు, సనపల శ్రీనివాస్, చికిలే పుష్ప, పతివాడ గణపతి, కోన గొల్లయ్య, మాదాసి గోపి, రామకూరి వెంకటరత్నం, మాదాసి రామయ్య, పెళ్లూరి సుబ్రహ్మణ్యం, మహేంద్ర పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెంలో..

తణుకు రూరల్ : ఎపికి ప్రత్యేక హోదా, విభజన హామీలు అమలు చేయలేని బిజెపికి వ్యతిరేకంగా వైసిపి ఎందుకు పోరాటం చేయడం లేదని సిపిఐ పట్టణ కార్యదర్శి బొద్దాని నాగరాజు, సిపిఎం పట్టణ కార్యదర్శి పివి.ప్రతాప్ ప్రశ్నించారు. శనివారం స్థానిక కప్పల వెంకన్న సెంటర్ వద్ద రాజకీయ ప్రచార భేరి యాత్రలో భాగంగా బహిరంగ సభ, సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రతాప్, నాగరాజు మాట్లాడుతూ ఎపికి జరిగిన అన్యాయంపై వామపక్షాలు పోరాటం చేస్తున్నాయన్నారు. అధికారపార్టీ వైసిపి, ప్రతిపక్షం టిడిపి కేంద్రం రాష్ట్రానికి ఇచ్చిన హామీల విషయంలో నోరు మెదపకపోవడం సిగ్గుచేటన్నారు. విశాఖ ఉక్కు అమ్మకానికి పెట్టినప్పటికీ వైసిపి నిర్లక్ష్యంగా వ్యవహరించడం శోచనీయమన్నారు. నిరంతరం పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గార రంగారావు, కామన మునిస్వామి, సిపిఐ గుబ్బల వెంకటేశ్వరరావు, నుడగల అప్పారావు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం:బిజెపి ప్రజావ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద విధానాలను ఎండగట్టి దేశాన్ని కాపాడుకుందామనే నినాదంతో తాడేపల్లిగూడెం పట్టణంలో చేపట్టిన సిపిఎం, సిపిఐ ప్రచార భేరియాత్ర రెండో రోజు శనివారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కర్రి నాగేశ్వరరావు, సిపిఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, సిపిఎం పట్టణ నాయకులు కరెడ్ల రామకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జవ్వాది శ్రీను, జవ్వాది శివ, శిద్దిరెడ్డి శేషుబాబు, చిట్టేటి సత్యనారాయణ, పోతు శ్రీను, అల్లం రాము, దాస్యం రాము, రావూరి బాబీ, ఉయ్యూరి సత్యనారాయణ పాల్గొన్నారు.



తణుకులో..

నైపుణ్యంతోనే ఉజ్వల భవిష్యత్తు

నిట్ రిజిస్ట్రార్ దినేష్ శంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపేవి నైపుణ్యమేనని ఎపి నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్‌శంకర్ రెడ్డి సూచించారు. కెమికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అస్పెన్ ప్లస్ సాఫ్టువేర్‌పై విద్యార్థులకు రెండు రోజులుగా నిర్వహిస్తున్న వర్క్ షాప్ శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి విభాగాధిపతి డాక్టర్ వినోద్‌కుమార్ రాజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ పరిశ్రమల్లో తయారయ్యే ఉత్పత్తులను డిజైన్ చేయటంతోపాటు వాటి నాణ్యతను తెలుసుకోవడానికి ఈ అస్పెన్ ప్లస్ సాఫ్టువేర్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు నాలుగేళ్ల ఇంజినీరింగ్ కోర్సు పూర్తిచేసుకుని బయటకు వెళ్లేలోపు వారు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేలా వివిధ రంగాల్లో నిష్ణాతులైన నిపుణులతో కొత్త కొత్త యాప్‌లు, సాఫ్టువేర్‌లు, రోబోల తయారీపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమానికి రీసోర్స్ పర్సన్లుగా వ్యవహరించిన వరంగల్ నిట్ కెమికల్ ఇంజినీరింగ్ ఆచార్యులు డాక్టర్ అన్నే శరత్‌బాబు, డాక్టర్ వి.రామ్‌సాగర్, డాక్టర్ కుకునూరి మనోహర్ మాట్లాడారు. అనంతరం వరంగల్ నిట్ ఆచార్యులను రిజిస్ట్రార్ దినేష్ శంకర్ రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, ఆచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యల హోరు.. ఆందోళనలు జోరు..!

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దగ్గర నుంచి రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం వరకూ అవలంబిస్తున్న వివిధ ప్రజా వ్యతిరేక విధానాలపై జిల్లాలో ఆందోళనలు జోరందుకున్నాయి. తమకు పూర్తిస్థాయి పరిహారమిచ్చి వరదలు వచ్చేలోపు పునరావాస కాలనీలకు తరలించాలని పోలవరం నిర్వాసితులు, ఈ భారాలతో బతుకు బండి లాగేదెట్టా అని సామాన్య, మధ్యతరగతి ప్రజలు, తమకిచ్చిన హామీల మాటేంటంటూ ఉద్యోగ, కార్మికులు రోడ్డెక్కారు.

మండుటెండలో పోలవరం నిర్వాసితులు తమ సమస్యలు పరిష్కరించాలని, పూరిస్థాయి పరిహారం, ప్యాకేజీ ఇచ్చి వరదలు రాకముందే తమను పునరావాస కాలనీలకు తరలించాలని కోరుతూ ఏలూరు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. 41.5 కాంటూరులో చేర్చిన పది గ్రామాల్లో వెంటనే సర్వే చేపట్టి పరిహారం, ప్యాకేజీ ఇవ్వాలనేది ప్రధాన డిమాండ్, ఎందుకంటే జూన్ వస్తుందంటే కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ప్రజల గుండెలు గుభిల్లుమంటున్నాయి. గతేడాది జులైలోనే ముంచెత్తిన గోదావరి వరదలు వారిని పీడకలలా వెంటాడుతూనే ఉన్నాయి. కట్టుబట్టలతో ఎటువెళ్లాలో తెలియక గుట్టలపైనా, పునరావాస కాలనీల వైపు పరుగులు తీసిన సంగతి తెలిసిందే. తీరా పునరావాస కాలనీల్లోకి సైతం నీరు చేరడంతో నిర్వాసితుల జీవనమే ప్రశ్నార్థకంగా మారింది. దీంతో తాము ఈ ప్రాంతంలో బతకడం కష్టమనే భయం వారిలో నెలకొంది. బాధిత ప్రజలకు నష్టపరిహారం ఇవ్వడంతోపాటు పునరావాస ప్యాకేజీ, పరిహారం చెల్లించి నిర్వాసితులను ఆదుకుంటామని సిఎం జగన్ ప్రకటించారు. అయితే సిఎం పర్యటన సందర్భంగా కొంత మొత్తం కొద్దిమందికి విదల్చడం మినహా తర్వాత పట్టించుకున్న దాఖలాల్లేవు. కనీసం వరదల్లో నష్టపోయిన బాధితులను ఇప్పటి వరకూ ఆదుకున్న దాఖలాల్లేవు. ఫలితంగా మళ్లీ జూన్ వస్తుందంటే నిర్వాసితుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ నేపథ్యంలో బాధిత నిర్వాసితులంతా ఏలూరు కలెక్టరేట్‌కు చేరుకుని ధర్నా నిర్వహించి వినతి అందజేశారు. అలాగే ఏలూరులో జరిగిన జిల్లా సమీక్షా కమిటీ (డిఆర్‌సి) సమావేశంలోనూ పిడిఎఫ్ ఎంఎల్‌సి షేక్ సాబ్జీ నిర్వాసితుల సమస్యలపై గళమెత్తారు. అయితే జిల్లా ఇన్‌ఛార్జి మంత్రిగాని, ఆ ప్రాంత ఎంఎల్ఎ తెల్లం బాలరాజుగాని దీనిపై నోరుమెదపకపోవడం గమనార్హం. ఇక జిల్లా అధికారులైతే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామనడం తప్ప వేరే మాట ఉండటం లేదు. పైగా పరిహారం ఇవ్వకుండా, ప్యాకేజీ మాట ఎత్తకుండానే.. పునరావాస కాలనీలకు తరలివెళ్లాలని హుకుం జారీ చేయడం అధికారులకే చెల్లింది. ఓ పక్క నిర్వాసితులు దేవుళ్ల అంటూ పొమ్మనలేక పొగబెట్టినట్లు ప్రభుత్వం, అధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



ఎండలు సలసల.. కరోనా కలకలం

ఓ పక్క గతంలో ఎన్నడూ లేనివిధంగా పగటిపూట ఉష్ణోగ్రతలు జనాన్ని ఠారెత్తిస్తున్నాయి. దీనికి ఉక్కబోత తోడవ్వడంతో పరిస్థితి దారుణంగా తయారైంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకూ జనం రోడ్లపైకి రావడానికే వెనుకాడుతున్నారు. వడగాల్పుల తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రభుత్వం హెచ్చరికలు జారీ చేయడం మినహా జనాన్ని రక్షించే చర్యలేవీ చేపట్టకపోవడం చర్చనీయాంశమైంది. కష్టజీవులు రోజంతా బహిరంగ ప్రదేశాల్లో కష్టించి పని చేస్తేగాని పొట్ట నిండని పరిస్థితి. వారికి ఉపశమనం కల్గించే చర్యలు గాని, జనం దాహార్తిని తీర్చే చలివేంద్రాల ఏర్పాటు వంటి చర్యలేవీ ప్రభుత్వం నుంచి కానరాకపోవడం గమనార్హం. ఇదే సమయంలో కరోనా కేసులు జిల్లాలో కలకలం సృష్టిస్తున్నాయి. ఇతర దేశాలు, రాష్ట్రాలకు వెళ్లొచ్చిన వారు కరోనా బాధితులుగా తేలుతున్నారు. ఏలూరు జిల్లాలో కరోనా కేసుల జోరు ఎక్కువగా ఉండగా భీమవరం జిల్లాలోనూ అక్కడక్కడా కేసులు నమోదవున్నాయి. అయినప్పటికీ మాస్క్, భౌతికదూరం వంటి అంశాలపై ప్రచారంగాని, బాధితులకు చికిత్స అందించేందుకు ప్రత్యేక చర్యలుగాని ప్రభుత్వం నుంచి లేకపోవడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వేసవి ఉపశమన చర్యలతోపాటు కరోనా కట్టడికి, బాధితులకు చికిత్సకు సంబంధించి అవసరమైన చర్యలు చేపట్టాలని జనం కోరుతున్నారు.

- విఎస్ఎస్‌వి.ప్రసాద్

పది మూల్యాంకన రేట్లు పెంచాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - భీమవరం

పదో తరగతి పరీక్షా పేపర్ల మూల్యాంకనం ఈ నెల 19వ తేదీ నుంచి జరగనుందని, పేపర్లు మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు ఇచ్చే ఒక్కో పేపర్‌కు రూ.6.60 మాత్రమే ఇస్తున్నారని, పేపర్ మూల్యాంకన రేట్లు పెంచాలని యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఎస్.విజయరామరాజు, ఎకెవి.రామబద్రం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఎండలు తీవ్రంగా ఉండడం వల్ల పదో తరగతి మూల్యాంకన కేంద్రం వద్ద ఉపాధ్యాయులకు ఎటువంటి అసౌకర్యమూ కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ కూర్చుని పేపర్లు మూల్యాంకనం చేయాలని, సరైన సిటింగ్ అరేంజ్మెంట్ చేయాలని తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి, వికలాంగులకు, ఫీడింగ్ తల్లులకు, 58 వయస్సు దాటిన వారికి వివిధ కారణాలతో మూల్యాంకన విధులకు మినహాయింపు కోరుకుంటే వారికి మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు.

ఉండి ఆర్ఐగా కార్తీక్

ప్రజాశక్తి – ఉండి

మండల నూతన రెవెన్యూ ఇన్స్పెక్టర్గా రేవు కార్తీక్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ రెవెన్యూ ఇన్స్పెక్టర్గా బాధ్యతలు నిర్వహించిన వంటపాటి ఆంజనేయులు భీమవరం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయానికి సీనియర్ అసిస్టెంట్గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా రేవు కార్తీక్ మాట్లాడుతూ 2016లో ఆకివీడు తహశీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా, 2020లో ఏలూరు ఆర్డిఒ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా, 2022లో భీమవరం ఆర్డిఒ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్గా బాధ్యతలు నిర్వహించినట్లు తెలిపారు. మండల అధికారుల సహకారంతో మండల అభివృద్ధికి తన వంతు బాధ్యతను నిర్వర్తిస్తానని ఆయన తెలిపారు.

19న కలెక్టరేట్ వద్ద సత్యాగ్రహ దీక్ష

ప్రజాశక్తి – కాళ్ల

ఎఐసిసి పిలుపు మేరకు రాహుల్ గాంధీ చేపట్టిన సత్యాగ్రహ దీక్షకు మద్దతుగా ఈ నెల 19న భీమవరం కలెక్టరేట్ వద్ద దీక్ష చేపట్టనున్నట్లు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మారిసేడి బాబ్జి తెలిపారు. కాళ్లకూరులో నియోజకవర్గ ఇన్ఛార్జి వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు అధ్యక్షతన సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజారంగం ఉన్న పార్టీ కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మారిసేడి బాబ్జి మాట్లాడుతూ ఎఐసిసి ఉపాధ్యక్షులు రాహుల్ గాంధీ ప్రధాని మోడీ అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను పార్లమెంటులో నిలదీసినందుకు అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. 19న పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద సత్యాగ్రహ దీక్ష నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంకెం సీతారామ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సోము నాగ కేశవబాబు, అకెన సాయిబాబా, పెన్మెడ ప్రసాద్ పాల్గొన్నారు.

పక్షులను రక్షించాలి : జెసిఐ

ప్రజాశక్తి – పాలకొల్లు

పక్షులను రక్షించి పర్యావరణాన్ని కాపాడి మానవత్వాన్ని చాటాలని జెసిఐ సభ్యులు తెలిపారు. సంస్థ అధ్యక్షులు కావలి మౌని అధ్యక్షతన పాలకొల్లు ఎస్ కన్వెన్షన్లో జెసిఐ పాలకొల్లు రైజింగ్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం డివిజన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వరల్డ్ బర్డ్ ఫీడర్లను సభ్యులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెసిఐ ప్రతినిధులు మనోజ్ విష్ణు, మీనా మణిదీప్తి, గంటా అనూష, కారుమూరి సలీల, రేపాక చిత్ర మాట్లాడారు.

వడ్లవానిపాలెంలో 'జగనన్నే మా భవిష్యత్తు'

ప్రజాశక్తి – పాలకొల్లు రూరల్

వడ్లవానిపాలెంలో శనివారం నిర్వహించిన జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమంలో జెడిపి ఛైర్మన్ కౌరు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటింటికీ తిరుగుతూ జగనన్న స్టిక్కర్లను అతికించి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకున్నారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రజలకు కొనసాగాలంటే జగనన్నను గెలిపించుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి పెన్మత్స పద్మ యేసురాజు, తమ్మిరెడ్డి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పాఠశాలకు విద్యా సామగ్రి అందజేత

ప్రజాశక్తి – పాలకొల్లు

జివిఎస్విఆర్ఎం మున్సిపల్ పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులైన ఆశా వర్కర్లు జానకి, వెంకటలక్ష్మి పాఠశాల హెచ్ఎం రాయపూడి భవానీప్రసాద్ సమక్షంలో విద్యా సామగ్రి నిమిత్తం రూ.8000 అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ ఎన్రోల్మెంట్ డ్రైవ్లో పాఠశాలలో చేరే కొత్త విద్యార్థులకు టీ షర్ట్స్, నోట్ పుస్తకాలు, పెన్సిల్ బాక్స్, కిట్లు విద్యార్థులకు పంపిణీ చేస్తామని తెలిపారు. అనంతరం దాతలకు పాఠశాల యాజమాన్యం తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

బొండాడలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి – కాళ్ల

గ్రామీణ ప్రాంతంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని బొండాడ గ్రామ ఉపసర్పంచి గునుపూడి ప్రసన్నకుమార్ అన్నారు. బొండాడ గ్రామ పంచాయతీ తుమ్మలచెరువు ప్రాంతంలో మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ, భీమవరం ఆనంద్ బ్లడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం శనివారం నిర్వహించారు. ఈ శిబిరంలో 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్త నిధి కేంద్రంలో రక్తం నిల్వలేని సమయంలో ఇలాంటి శిబిరాన్ని నిర్వహించిన ఆనంద బ్లడ్ బ్యాంక్ను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మదర్ థెరిస్సా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఎం.అశోక్, జి.కరుణాకర్, బి.గాబ్రియేల్, సంజీవ్, జి.కమలాకర్, ఎం.రాజేష్ పాల్గొన్నారు.

భీమవరం కారాగారం పరిశీలన

ప్రజాశక్తి – భీమవరం రూరల్

భీమవరం రెండో అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి డి.ధనరాజు స్థానిక ప్రత్యేక కారాగారాన్ని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆర్థిక స్థోమత లేని వారు మండల న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయాన్ని పొందొచ్చన్నారు. అనంతరం ముద్దాయిల కేసుల వివరాలను పరిశీలించారు. ఆహార పదార్థాలను, వంటశాలను పరిశీలించారు. ప్రతి ముద్దాయి క్రమశిక్షణ, పరివర్తన, బాధ్యతతో ఉండాలన్నారు. మే 13న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ను వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట జైల్ పర్యవేక్షణ ఇన్ఛార్జి అధికారి జి.కుమార్స్వామి, కిషోర్ పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన

ప్రజాశక్తి – పాలకొల్లు రూరల్

మండలంలోని ఆగర్రు గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచి గంగారత్నం శనివారం ప్రారంభించారు. పనులను ఎండిఒ సంఘాని వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు. లంకలకోడేరులో సర్పంచి చొప్పల రజిని ఉపాధి హామీ పనులను ప్రారంభించారు. ఈ పనుల వల్ల పేదవారికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ పనితనాన్ని వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో వైసిపి నేత కమలాకర్రావు, ఉపసర్పంచి చంటిరాజు, కె.జోగయ్య పాల్గొన్నారు.

సిపిఎస్ సబ్కమిటీ జిల్లా కో కన్వీనర్గా ప్రసాద్

ప్రజాశక్తి – గణపవరం

సిపిఎస్ సబ్ కమిటీ జిల్లా కోకన్వీనర్గా గణపవరం మండలానికి చెందిన జిడి ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం భీమవరంలో జరిగిన యుటిఎఫ్ జిల్లా సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు తెలిపారు. తనతోపాటు పి.సౌజన్యను కూడా జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు జె.నాని, ఎం.వెంకటేశ్వర్లు, గౌరవాధ్యక్షులు బి.రమేష్ శుభాకాంక్షలు తెలిపారు.

ముగిసిన పది పరీక్షలు

ప్రజాశక్తి – పెనుమంట్ర

పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో భాగంగా చివరి రోజు శనివారం సోషల్ పరీక్షతో ముగిశాయని ఎంఇఒ డి.శారదా జ్యోత్స్న అన్నారు. పొలమూరులో 103 మంది విద్యార్థులకు 10 మంది, పెనుమంట్రలో 211 విద్యార్థులకు 10 మంది, మార్టేరు ఎస్విజిహెచ్ హైస్కూల్లో 140 విద్యార్థులకు ఐదుగురు, మార్టేరు బసంతి దేవి బాలికల హైస్కూల్లో 137 మంది విద్యార్థులకు ముగ్గురు గైర్హాజరైనట్లు తెలిపారు. పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

పాలకోడేరు :పాలకోడేరు మండలంలో పదో తరగతి పరీక్షలు శనివారంతో ముగిశాయి. మండలంలోని పాలకోడేరు, శృంగవృక్షం, మోగల్లు, గొల్లలకోడేరు, విస్సాకోడేరు గ్రామాల్లోని ఐదు కేంద్రాల్లో పది పరీక్షలు నిర్వహించారు. ఈనెల 3వ తేదీ నుంచి నిర్వహించిన పరీక్షల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగలేదని మండల విద్యా శాఖ అధికారి పి.రామలక్ష్మణమూర్తి తెలిపారు. మండల వ్యాప్తంగా ఐదు పరీక్షా కేంద్రాల్లో మొత్తం 566 మంది విద్యార్థులు పరీక్షలు రాసినట్లు ఆయన తెలిపారు.

అంకినీడిచెరువులో పూడికతీత పనులు

ప్రజాశక్తి – ఆచంట



పనులను ప్రారంభిస్తున్న సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వరరావు

ఆచంట పంచా యతీ పరిధి బాలవారిపాలెం కసరత్తుగుంట గ్రామంలోని అంకినీడిచెరువులో రూ.11 లక్షలతో పూడిక తీత పనులను చేపట్టినట్లు సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వరరావు తెలిపారు. అమృత సరోవర్లో భాగంగా అంకినీడిచెరువు పనులను సర్పంచి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న కాలనీలకు తాగునీటి ఇబ్బందుల నేపథ్యంలో సమస్యను ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆయన స్పందించి అధికారులతో మాట్లాడి చెరువును అభివృద్ధి పర్చి తాగునీటి చెరువుగా మార్చి జగనన్న కాలనీలకు తాగునీటి సమస్య లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు పిచ్చెట్టి సత్యనారాయణ, నాయకులు అడ్డాల సూర్యవరప్రసాద్, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ పాల్గొన్నారు.

ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుపై హర్షం

ప్రజాశక్తి – ఉండి

ఉండి విలేకరుల కాలనీ, జంగాలకాలనీ వాసులు గత కొంతకాలం నుంచి లోవోల్టేజీ సమస్యతో బాధపడుతున్నారు. లోఓల్టేజీ సమస్య వల్ల విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు ఏర్పడి ఎంతో ఖరీదైన విద్యుత్ పరికరాలన్నీ పాడైపోతున్నాయని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని స్థానికులు ఉండి విద్యుత్ కార్యాలయ ఎఇ ముదునూరి మాధవరాజు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించి కొత్త ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేశారు. అనంతరం ఎలక్ట్రికల్ ఎఇ ముదునూరి మాధవరాజు మాట్లాడుతూ శనివారం కాలనీలో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు చేయడం జరిగిందని, దీనివల్ల లోవోల్టేజీ సమస్యను తీరిపోయిందని తెలిపారు. స్థానికుల ఫిర్యాదు మేరకు విలేకరుల కాలనీ, జంగాల కాలనీలో నూతనంగా ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటుచేసిన ఎలక్ట్రికల్ ఎఇ ముదునూరి మాధవ రాజుకు, సిబ్బందికి కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు.

పలుచోట్ల మజ్జిగ చలివేంద్రాల ఏర్పాటు

ప్రజాశక్తి – ఉండి

రోజురోజుకూ పెరుగుతున్న ఎండ తీవ్రత దృష్ట్యా వాహనదారులకు, పాదచారులకు ఉపశమనం కలిగించడానికి తనవంతు సహాయంగా పెదపుల్లేరు గ్రామంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు శ్రీసత్యసాయి ఫెర్టిలైజర్స్ అధినేత తటవర్తి పాండురంగ గుప్తా తెలిపారు. శనివారం పెదపుల్లేరు గ్రామంలో తటవర్తి ముత్యాలరావు ధనలక్ష్మి దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు పాండురంగ గుప్తా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాను ఎరువులు, పురుగు మందుల వ్యాపారం చేయడంతో రైతులు తన దుకాణానికి వస్తారని, వేసవి కాలం నేపథ్యంలో వారి దాహార్తిని తీర్చడానికి మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. చలివేంద్రాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

గణపవరం : సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి, ప్రజలకు లబ్ధి చేకూరుతుందని జనసేన ఉంగుటూరు నియోజకవర్గ ఇన్ఛార్జి పచ్చమట్ల ధర్మరాజు అన్నారు. శనివారం జనసేన ఆధ్వర్యంలో పిప్పరలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని.ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చే చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అందరి బాధ్యతని తెలిపారు. అనంతరం మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జనసైనికులు తోటపవన్, నాయుడు ప్రభాకర్, కె.నాగు. కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

పాలకొల్లు : మండు వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ గుణ్ణం సర్వారావు చెప్పారు. పాలకొల్లు వీనస్లాడ్జి వద్ద యునైటెడ్ కాపు క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే మజ్జిగ చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. క్లబ్ అధ్యక్షులు పెనుమాక రామ్మోహన్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ గవర్నర్ ముచ్చర్ల సంజయ్, కామిశెట్టి అయ్యప్పనాయుడు, పోకల రాము, గాదె ఆంజనేయులు, ఎం.అరుణ పాల్గొన్నారు

మట్టి నమూనాలు సేకరించాలి : ఎఒ

ప్రజాశక్తి – పెనుమంట్ర

రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల నుంచి మట్టి నమూనాలు సేకరించాలని ఎఒ మద్దాల జయదుర్గామాధురి తెలిపారు. శనివారం ఆలమూరు రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ సలహా మండలి మండల కమిటీ సమావేశం, మండల స్థాయి భూసార పరీక్ష వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మార్టేరు ఎడిఎ ఎం.హరి ప్రసాద్ విచ్చేశారు. ఈ సందర్భంగా మాధురి మాట్లాడుతూ భూసార పరీక్ష ఆవశ్యకత గురించి విఎఎలకు వివరించారు. అలాగే మట్టి నమూనాల సేకరణ ఏ విధంగా చేయాలి, ఏయే ప్రదేశాల్లో మట్టి నమూనాలు సేకరించాలి, ఏయే ప్రదేశాల్లో మట్టి నమూనాలు సేకరించకూడదు అనే విషయాల గురించి వివరించారు. రబీ మాసూళ్లు అయిన తర్వాత రైతుల భాగస్వామ్యంతో ఆర్బికెల ద్వారా మట్టి నమూనాలు సేకరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే సేకరించిన మట్టి నమూనాలు భూసార పరీక్షా కేంద్రాలకు పంపించిన తర్వాత అక్కడ పరీక్షలు చేసి రైతులు ఏయే భూముల్లో ఎంతవరకూ ఎరువులు వాడొచ్చో అనే విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బికె ఇన్ఛార్జులు, విఎఎలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి

ప్రజాశక్తి – పెనుమంట్ర

ప్రతి గ్రామంలోనూ సభ్యత్వ నమోదు వేగవంతంగా పూర్తి చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు తమనంపూడి శ్రీనివాసరెడ్డి (బుల్లాలు) అన్నారు. శనివారం పొలమూరులో పార్టీ మండల విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తమనంపూడి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బాదుడే బాదుడు, ఓటర్ నమోదు, ఇదేం ఖర్మ రాష్ట్రానికి వంటి కార్యక్రమాలను పూర్తి చేసుకోవాలన్నారు. ప్రతినెలా 14వ తేదీన, 21వ తేదీన మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం, నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు చేసుకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గూడూరి మురళీమోహన్, మండల యూత్ కమిటీ అధ్యక్షుడు శ్రీరామ దుర్గారెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఇసుక తరలింపుయత్నం అన్యాయం

ప్రజాశక్తి – యలమంచిలి

ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ మండలంలోని చించినాడ గ్రామంలో 30 ఏళ్లకు పైబడి పేదల ఆధ్వర్యంలో ఉన్న లంక భూముల నుండి ఇసుకను తవ్వి ఇతర మండలాల్లోని జగనన్న కాలనీలకు తరలించడానికి ప్రయత్నించడం తీరని అన్యాయమని సిపిఎం మండల కార్యదర్శి కానేటి బాలరాజు అన్నారు, శనివారం స్థానిక అమరవీరుల స్మారక భవనం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామంలోని సుమారు 350 మంది ఎస్సి, బిసి ఇతర పేదలు అనేక ఏళ్లుగా సాగు చేసుకుంటున్న లంక భూముల నుంచి ఇసుకను ప్రభుత్వ అధికారులు బయటకు తరలిస్తున్న క్రమంలో దీన్ని వ్యతిరేకిస్తూ పేదలంతా లంకల సొసైటీ తరపున హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన నేపథ్యంలో దీనిపై హైకోర్టులో స్టే కూడా రావడం జరిగిందని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వ అధికారులు ఇక్కడి ఇసుకను తరలించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. దానిలో భాగంగా శనివారం యలమంచిలి పోలీసులు గ్రామం లో పేద ప్రజలు నివసించే ప్రాంతాలలో మైక్ ప్రచారం చేస్తూ.. లంకల నుండి ఇసుకను తరలించే సమయంలో ఎవరైనా అడ్డొస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి

మోనటరింగ్ సెల్

ప్రజాశక్తి – భీమవరం

వేసవికాలంలో ఏర్పడే తాగునీటి సమస్యల పరిష్కారం కోసం జిల్లా స్థాయిలో మోనటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఎఎస్ఎ రామస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా పరిధిలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఏర్పడితే జిల్లా ప్రజలు ఈ కింద నంబర్లకు తెలియజేయాలన్నారు. 24 గంటల్లోపు సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఫిర్యాదు చేయాల్సిన నంబర్లు కె.సాయిశిరిష, సీనియర్ అసిస్టెంట్, 9505116689 రోజూ ఉదయం 8.00 నుంచి మధ్యాహ్నం 2.00 గంటల వరకూ, ఎం.కోటేశ్వరరావు, టైపిస్టు అందుబాటులో ఉంటారన్నారు.

ప్రతి కుటుంబానికీ సంక్షేమ ఫలాలు

ప్రజాశక్తి – కాళ్ల

పేదరికమే ప్రామాణికంగా తీసుకుని ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ రెండోసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా రావాలని ప్రజలు కోరుకుంటున్నారని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్ నరసింహరాజు అన్నారు. కోపల్లె గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం 4వ రోజు శనివారం నిర్వహించారు. జగనన్న కాలనీలో రూ.14.50 లక్షలతో నిర్మించిన అప్రోచ్ రోడ్లను, రూ.25 లక్షలతో నూతన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ను పివిఎల్ ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో ఎంపిపి పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు, జెడ్పిటిసి పచ్చిగోళ్ల సోమేశ్వరరావు, సర్పంచుల ఛాంబర్ జిల్లా అధ్యక్షులు కొలుకులూరి ధర్మరాజు, సొసైటీ బ్యాంక్ ఛైర్మన్లు పాల్గొన్నారు.

మండు వేసవిలో.. మంచు దుప్పటి

ప్రజాశక్తి – పాలకొల్లు



దట్టంగా కురుస్తున్న మంచు

పాలకొల్లులో శనివారం తెల్లవారుజామున దట్టమైన మంచు కమ్మేసింది. దీంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఒకపక్క ఉష్ణోగ్రతలు పెరిగి వేసవి తాపంతో ప్రజలు విలవిల్లాడుతుంటే మరో పక్క మంచు సోయగం కనువిందు చేస్తోంది. మంచు ప్రభావం ఉండడంతో వాతావరణంలో ఏ మార్పులు వస్తాయో అని ప్రజలు భయపడుతున్నారు. మొత్తానికి సామాన్య, మధ్యతరగతి ప్రజలు వేసవి ఉక్కబోత నుంచి ఉపశమనం కలిగి మంచు ప్రభావంతో ఆనంద వ్యక్తం చేస్తున్నారు.

పత్రిక ప్రకటన

మహారాజ శ్రీ తాడేపల్లిగూడెం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 194/2015

బిట్వీన్ :
శ్రీ మండ మురళీ కృష్ణ ...వాది
మరియు
శ్రీమతి తోట వెంకయమ్మ వగైరాలు ...ప్రతివాదులు

D5 శ్రీ తోట నారాయణ రావు, తండ్రి : నాగేశ్వర రావు, వయస్సు 61 సం.లు, C/o శ్రీ తోట వెంకటేశ్వర రావు, డి.ఎన్.ఆర్ కాలేజ్ రోడ్, డి.నెం.26-3-1, ఆంధ్రా బ్యాంక్ ఎదురు వీధి, భీమవరం.

D6 శ్రీమతి తిరుమలశెట్టి విజయలక్ష్మి, భర్త : ఉమా శంకర్, **M.B.B.S.**, వయస్సు 59 సం.లు, C/o శ్రీ తోట వెంకటేశ్వర రావు, డి.ఎన్.ఆర్ కాలేజ్ రోడ్, డి.నెం.26-3-1, ఆంధ్రా బ్యాంక్ ఎదురు వీధి, భీమవరం.

D7 శ్రీమతి పెన్మెర్రు మాణిక్యాంబ, భర్త : భాస్కర రావు, రిటైర్డ్ లెక్చరర్, వయస్సు 58 సం.లు, C/o శ్రీ తోట వెంకటేశ్వర రావు, డి.ఎన్.ఆర్ కాలేజ్ రోడ్, డి.నెం.26-3-1, ఆంధ్రా బ్యాంక్ ఎదురు వీధి, భీమవరం.

D8 శ్రీమతి పైడిపర్తి బుల్లెమ్మ శైలజ, భర్త : డా॥ జగన్మోహన్, వయస్సు 54 సం.లు, C/o శ్రీ తోట వెంకటేశ్వర రావు, డి.ఎన్.ఆర్ కాలేజ్ రోడ్, డి.నెం.26-3-1, ఆంధ్రా బ్యాంక్ ఎదురు వీధి, భీమవరం.

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన 5,6,7,8వ ప్రతివాదులకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపినను అమలు కానీ కారణముగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పత్రిక ప్రకటన ద్వారా 5,6,7,8వ ప్రతివాదులకు దావా సమన్లు అమలు చేసే విధముగా ఆర్డర్ పొందియున్నారు. కావున ఇందలి 5,6,7,8వ ప్రతివాదులపై నెంబరు దావాలో వారి ఆక్షేపణలు తెలియజేసుకొనుటకు **ది.08-05-2023 వ తేదీ ఉదయం 10.30 నిముషాలకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని ప్లీడరు ద్వారా గాని ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల వారి పరోక్షముగా దావా తదుపరి చర్యలు జరుగునని ఇందుమూలముగా తెలియజేయడమైనది. **వాయిదా తేది.08.05.2023**

స్థలం : తాడేపల్లిగూడెం
తేది : 15.04.2023
Sd/- శ్రీ దశిక మురళీ కృష్ణ
అడ్వకేట్, తాడేపల్లిగూడెం.

పాలకొల్లు ఎలక్ట్రికల్ ఎడిఇగా చంద్రశేఖర్

ప్రజాశక్తి – పాలకొల్లు

పాలకొల్లు పట్టణ నూతన ఎలక్ట్రికల్ ఎడిఇగా ఎ.చంద్రశేఖర్ శనివారం బాధ్యతలు చేపట్టారు. మాజీ ఎంఎల్సి మేకా శేషుబాబును ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతోపాటు పాలకొల్లు రూరల్ ఎలక్ట్రికల్ ఎఇ వి.సత్యనారాయణ, ఆగర్రు సొసైటీ అధ్యక్షులు మేకా రామకృష్ణ, మేకా సిద్ధార్థ పాల్గొన్నారు.

విద్యావకాశాలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి – నరసాపురం రూరల్

రాజ్యాంగం కల్పించిన విద్యావకాశాలను విద్యార్థులు వినియోగించుకుని జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని వైఎన్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎపివి.అప్పారావు అన్నారు. ఎస్ఎఫ్ఐ, వైఎన్ కళాశాల కమిటీ, వై.ఎన్ కళాశాల ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపల్ అప్పారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ భారత సమాజ అభ్యున్నతికి ఎంతో తోడ్పడ్డారన్నారు. రాజ్యాంగం కల్పించిన విద్యావకాశాలను విద్యార్థులు ఉపయోగించుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలన్నారు. ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎండి.జాన్ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులు అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి.వెంకటరత్నం, హిస్టరీ డిపార్ట్మెంట్ ప్రధానోపాధ్యాయులు ఎస్.సోమశేఖర్, ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ప్రధానోపాధ్యాయులు టి.బాపయ్య నాయుడు పాల్గొన్నారు.

మత్స్యకారులకు వాహనాలు అందజేత

గణపవరం:నిరుద్యోగులకు చేయూత ఇవ్వడానికి ప్రధాన మంత్రి మత్స్యసంపద యోజన పథకంలో 60 శాతం, 40 శాతం సబ్సిడీపై వాహనాలు అందిస్తున్నట్లు ఎంఎల్ఎ పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. శనివారం ఆయన క్యాంపు కార్యాలయంలో మత్స్యకారులకు వాహనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు వాహనాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార సంఘం పెద్దలు వైఎస్ఆర్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా గ్రామదేవతల జాతర

గణపవరం:కోమర్రులో మారమ్మ, పద్దాలవెంకమ్మ తల్లి జాతర శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు, మండల పరిషత్ అధ్యక్షులు దండు వెంకటరామరాజు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు **శ్రీమతి టి.వి.నరసమ్మ, భర్త: జంగుపల్లి భాస్కరరావు,** ఫత్తేబాద, ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కాపురస్తులు యొక్క సంజాయిషీపై తెలియజేయునది ఏమనగా..,

వారు ఏలూరు జిల్లా, ఏలూరు ఎస్.ఆర్.ఓ. పత్తేబాద, 31వ డివిజన్ టి.ఎస్.నెం. 446లో చేరియున్న 88.5.0 అ॥లు గల ఆర్.సి.సి. డాబా ఇంటి యొక్క ది.09-11-2000, డాక్యుమెంటు నెం. 9236/2000 గల క్రయ దస్తావేజును ఇతర డాక్యుమెంటు ద్వారా పొందియున్నారు. సదరు ఒరిజినల్ దస్తావేజు యొక్క లింకు దస్తావేజును ది. 10-04-2023 న ఏలూరు పాత బస్టాండు సమీపమున పోగొట్టుకొని యున్నారు. ఎవరికైనా లభించిన ఎడల నాకు తెలియపర్చగలరు. ఎవరైననూ సదరు ఆస్థితో ఎటువంటి వ్యవహారములు చేసిన ఎడల చెల్లవు.

మారిశెట్టి సుశీల
అడ్వకేట్, ఏలూరు. సెల్: 85209 78581

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా కోర్టు వారి దివ్య సముఖమునకు :: అమలాపురం

ఐ.ఎ.నెం. 1010/2022
ఓ.ఎస్.నెం. 29/2016

బిట్వీన్:
తిక్కా రామకనక దుర్గావరప్రసాద్ ...పిటీషనరు /వాది
మరియు
కుచ్చుర్లపాటి స్వరాజ్య లక్ష్మి వగైరాలు ...రెస్పాండెంట్సు /ప్రతివాదులు

పేపరు ప్రకటన

ఆర్-5: రెస్పాండెంటు /ప్రతివాది:
వలవల సత్యనారాయణ, తండ్రి: సుబ్బారావు, హిందూ, Inam, Narni Meraka, Elamanchili Mandal, W.G.Dist.

పై నెంబరు దావాలో ఓ.ఎస్.నెం. 29/2016లో ఐ.ఎ.నెం. 1010/2022లో 5వ రెస్పాండెంటు /ప్రతివాది అయిన మీకు ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ అమలు జరిగియుండలేదు. శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం 5వ రెస్పాండెంటు /ప్రతివాది అయిన మీకు పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియపరచుచున్నాము. వాయిదా **ది.19-04-2023వ తేదీన మీరు స్వయంగా గాని, మీరు మీ ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి గం॥ 10:30 ని॥లకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీయొక్క అభ్యంతరములు తెలియపరచుకోవలెను.** లేనిచో పరోక్షముగా తీర్మానితులు అవుదురు.

వాయిదా : ది.19-04-2023
సమయం : 10:30 ని॥లకు

కె.మల్లపురాజు
కె.ఎస్.శ్రీరామ్
అడ్వకేట్స్, అమలాపురం.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 588/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Vemula Krishna another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) వేముల కృష్ణ, తండ్రి: సత్యం, హిందువు, పురుషుడు, 59 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2) వేముల శ్రీనివాస్, తండ్రి: భాస్కరరావు, హిందువు, పురుషుడు, 49 సం॥లు, డో.నెం. 22-5-8, పాలకొల్లు, పాలకొల్లు JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.17-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

T.RAMA DEVI
Advocate, Tanuku.

In The Court Of The Principal Junior Civil Judge :: Tanuku
O.S.No. 600/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Tanuku ***...Plaintiff***
VS
Vemula Yarraiah another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) వేముల యర్రయ్య, తండ్రి: సూరన్న, హిందువు, పురుషుడు, 63 సం॥లు, డో.నెం. 4-120, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2) పజ్జారి వీరమణి, భర్త: శ్రీనివాసరావు, హిందువు, స్త్రీ, 38 సం॥లు, డో.నెం. 20-5-6ఎ, పాలకొల్లు, పాలకొల్లు JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.17-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

N.RAVI SANKHAR
Advocate, Tanuku.

In The Court Of The 1st Additional Junior Civil Judge :: Tanuku
O.S.No. 667/2020

Between:
Bank of Baroda (Erstwhile Vijaya Bank), Alamuru ***...Plaintiff***
VS
Pajiuri Veeraswamy another ***...Defendant***

వాది తరుపున చేసిన ప్రకటన

ప్రతివాదులు:
1) పజ్జారి వీరాస్వామి, తండ్రి: గోపాలరావు, హిందువు, పురుషుడు, 44 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.
2) వేముల రాజేశ్వరరావు, తండ్రి: వెంకటేశ్వరరావు, హిందువు, పురుషుడు, 56 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం, నర్సాపురం JCJC.

పై నెంబరు దావా గ్రంధములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీ కోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది ఏమనగా మీరు **ది.17-04-2023వ తేదీన ఉదయం గం॥ 10:30 ని॥లకు స్వయంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను** అట్లు కాని ఎడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియపర్చడమైనది.

D.S.V.KRISHNAJI
Advocate, Tanuku.

In The Court Of The Senior Civil Judge :: Tadepalligudem
O.S.No. 26/2019

Between:
1) Amirisetti Sridevi and 2 Others ***...Plaintiffs***
Vs
1) Thota Naga Veera Bhadra Rao and 4 Others ***...Defendants***

4th Defendant:
Gonemadathala Naga Satya Sai Durga Devi, W/o. Satish, D.No. 5-22, Relangi Village, Iragavaram Mandalam, West Godavari District, Tanuku SCJ.

SUIT SUMONS

Please take suit sumons in the above matter filed by the plaintiffs against you for declaration of title of the Plaintiffs No. 1 to 3 over the plaint schedule properties by holding that the alleged registered partition deed dated 31-08-2018 vide document no. 4515/2018 is null and void under eye of law and for permanent injuction etc.., The Honourable court issued suit summons to you number of times, but you are avoiding to take suit summons. So, the Honourable court ordered the suit summons by way of publication to you through the Prajasakti News Paper, Tanuku. So, you are here by directed to appear before the **Honourable court at 10:30 A.M. on 03-05-2023** to which date the above suit stands posted, either in person or through an advocate and file your written statement if any regarding the objections to the suit, If you are failed to appear before the Honourable court at 10:30 A.M. on 03-05-2023 the suit will decided in your absence.

(By Order Of The Court)
K.MANI KUMAR
Advocate for Plaintiff,
Tadepalligudem.

In The Court Of The Senior Civil Judge :: Tadepalligudem
I.A.No. 1214/2019
in O.S.No. 26/2019

Between:
1) Amirisetti Sridevi and 2 Others ***...Petitioners /Plaintiffs***
Vs
1) Thota Naga Veera Bhadra Rao and 4 Others ***...Respondents /Defendants***

4th Respondent:
Gonemadathala Naga Satya Sai Durga Devi, W/o. Satish, D.No. 5-22, Relangi Village, Iragavaram Mandalam, West Godavari District, Tanuku SCJ.

NOTICE

Please take notice in the above matter filed by the Petitioners /plaintiffs against you for temporary injuction in favour of the Petitioners No. 1 to 3 against the respondents no. 1 to 5 restraining the respondents no. 1 to 5 in interfering with the peaceful possession and enjoyment of the petition schedule properties by the petitioners no. 1 to 3. The Honourable court issued notices to you number of times, but you are avoiding to take notices. So, the Honourable court ordered the notices by way of publication to you through the Prajasakti News Paper, Tanuku. So, you are here by directed to appear before the **Honourable court at 10:30 A.M. on 03-05-2023** to which date the above petition stands posted, either in person or through an advocate and file your counter if any regarding the objections to the petition, If you are failed to appear before the Honourable court at 10:30 A.M. on 03-05-2023 the petition will decided in your absence.

(By Order Of The Court)
K.MANI KUMAR
Advocate for Plaintiff,
Tadepalligudem.